SAMPLE QUESTION PAPER DESIGN 2022-23

089 - TELUGU TELANGANA

10వ తరగతి మాదిరి ప్రశ్నపత్రము

ద్వితీయభాష – తెలుగు

మార్కులు 80 కాలము 3 గం.

General Instructions:

1. The question paper divided into two (2) parts. Part A&B.
2. The question paper contains 4 sections A,B,C,and D
3. Every answer to be write in answer sheet only.
4. Part A is MCQ pattern, and answer to be write along with selected option.

## పార్టు - ఎ

## సెక్షన్ - ఎ

I. ఈ క్రింద ఇవ్వబడిన రెండు గద్యాంశములలో ఒకదానికి జవాబులు రాయండి. **5X1 = 05**

(అ). ప్రశ్నల దిగువ నీయబడిన సమాధానములలో సరియైన దానిని గుర్తించి జవాబు పత్రంలో రాయండి.

సామాజిక విషయాల్లో ఆనాటి సాంఘిక దురాచారాలపై సమరభేరి మోగించిన నవయుగ వైతాళికుడు రాజా రామ్మోహన్ రాయ్. స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీరుడు. భర్త చితి పైననే సజీవంగా భార్యను కూడా దహనం చేసే సతీ సహగమనం అనే దురాచారాన్ని తీవ్రంగా ఖండించాడు. శిశు హత్యలు, బాల్యవివాహాలు, బహు భార్యత్వం నిర్మూలనకు విశేషంగా ప్రచారం చేసాడు.

స్త్రీకి విద్య అవసరమని వాదించాడు. వితంతు వివాహాల కోసం కృషి చేశాడు. స్త్రీలకు ఆస్తి, వారసత్వ హక్కులు కోరాడు. ఈయన ప్రమేయంతోనే నాటి గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ ప్రభుత్వం 1829లో సతీ సహగమన దురాచారాన్ని, శిశు హత్యలను నిషేధించింది. రామ్మోహన్ రాయ్ మానవ సమానత్వాన్ని ప్రబోధించాడు. కుల వ్యవస్థను తిరస్కరించాడు. భారతీయులలో అంటరానితనం, అప్రజాస్వామ్యం, అమానుషమని పేర్కొన్నాడు. సమకాలీన జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను రాయ్ చక్కగా అర్థం చేసుకున్నాడు. భారతీయుల అనైక్యతకు మూల కారణం కుల వ్యవస్థని ఉద్ఘాటించాడు.

ఆంగ్ల విద్యను ప్రోత్సహించడానికి కలకత్తాలో నివసిస్తున్న డేవిడ్ హేర్ అనే స్కాట్లాండ్ గడియారాల వ్యాపారి 1817లో హిందూ కాలేజీని స్థాపించాడు. అతడిని రాయ్ ప్రోత్సహించాడు. తరువాత అది ప్రెసిడెంట్ కళాశాలగా మారింది.

రాజా రామ్మోహన్ రాయ్ జన్మస్థలం బెంగాల్ లోని రాధా నగరం. ఈస్టిండియా కంపెనీ లో కొంతకాలం ఉద్యోగిగా చేశాడు. క్రైస్తవ, ఇస్లాం, బౌద్ధ జైన మత గ్రంథాలు చదివి వాటి సారాంశాలను అర్థం చేసుకున్నాడు. ఉపనిషత్తులలోని ఏకేశ్వర ఉపాసన, నిరాకార తత్వాన్ని అంగీకరించాడు. మానవాళి అంతా వసుధైక కుటుంబం. ప్రజలందరూ ఆ కుటుంబం శాఖలే అని, అన్ని దేశాల మేధావులు విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని, విశ్వమానవ శ్రేయోభివృద్ధిని సాధించడంలో ఎలాంటి అడ్డంకులు ఎదురైనా అధిగమించాలి అనీ, వారిలో పరస్పర స్నేహ

సహకారాలు అందించడానికి ప్రోత్సహించాలనీ రామ్మోహన్ రాయ్ గట్టిగా నమ్మి ప్రచారం చేశారు.

ప్రశ్నలు

1) హిందూ కాలేజీ ని స్థాపించింది ఎవరు?

(అ) డేవిడ్ హేర్ (ఆ)విలియం బెంటిక్

(ఇ) రామ్మోహన్ రాయ్ (ఈ)గవర్నర్ జనరల్ రెస్ట్

2) రాజా రామ్మోహన్ రాయ్ ప్రధానంగా వేటి మీద పోరాటం సాగించాడు?

(అ) సాంఘిక దురాచారాలు (ఆ)స్త్రీల హక్కులు

(ఇ) సతీసహగమన వ్యతిరేకత (ఈ)శిశు హత్య నిర్మూలన

3) భారతీయులలో అనైక్యతకు మూల కారణం ఏమిటి?

(అ) బాల్య వివాహాలు (ఆ)స్త్రీ విద్య లేకపోవడం

(ఇ) కుల వ్యవస్థ (ఈ)సతీసహగమనం

4) అన్ని దేశాల మేధావులు చేయాల్సిన పని ఏమిటి?

(అ) సాంఘిక దురాచారాలను రూపుమాపడం

(ఆ) విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని సాధించటం

(ఇ) విశ్వమానవ శ్రేయోభి వృద్ధిని సాధించడం

(ఈ) బి మరియు సి

5) సతీ శిశు హత్యలు దురాచారాలను నిషేధించింది ఎవరు? ఎప్పుడు?

(అ) 1817, లార్డ్ మెకాలే (ఆ)1829, విలియం బెంటిక్

(ఇ) 1817 డేవిడ్ హేర్ (ఈ)వీరెవరు కాదు

**(లేదా)**

(ఆ) ఈ క్రింది గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని జవాబు పత్రంలో రాయండి.

పత్రికల్లో, టీవీల్లో రకరకాల ఇంటర్వ్యూలు చూస్తూ ఉంటాం. ఇంటర్వ్యూలు రెండు రకాలు. ఉద్యోగాల ఎంపికకై అభ్యర్థి ప్రతిభను పరీక్షించడానికి చేసేది ఒక రకం. ఉద్యోగాన్నిసంపాదించడానికి అభ్యర్థులు పూర్తి సంసిద్ధతతో ఇంటర్వ్యూకు పోతారు. దీనిలో ఇంటర్వ్యూచేసే వ్యక్తులు ప్రముఖ పాత్ర పోషిస్తారు. ఇది మొదటిది. ప్రముఖుల జీవిత విశేషాలను తెలుసుకోవటానికి చేసేది మరోరకం. ప్రముఖుల, గొప్పవాళ్ళ నుండి వారి వివరాలను,విశేషాలను తెలుసుకోవటానికి చేసేది రెండో రకం. దీనిలో ఇంటర్వ్యూ చేయబడే వ్యక్తే కీలకం.

రెండవ రకం ఇంటర్వ్యూలో, ఇంటర్వ్యూ చేసేవ్యక్తులు ముందుగా కొన్ని అంశాలపై ప్రశ్నలు తయారు చేసుకుంటారు. మొదట వారిని పరిచయం చేసుకుని, వారి వ్యక్తిగత వివరాల నుండి మొదలై వారి జీవితంలోని ముఖ్య సన్నివేశాలు, ఘట్టాలు, వారందించిన

సేవలు, ఆశయాలు, సమాజానికి వారిచ్చే సందేశంతో ముగుస్తుంది. ఇట్లా చేసే ఇంటర్వ్యూ ల వివరాలను పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో ప్రజలు చూస్తూ ఉంటారు. ఆదర్శవంతులు, సంఘసంస్కర్తలు, కవులు, రచయితలు, ఉద్యమ కారులు, శాస్త్రవేత్తలు, రాజకీయనాయకులు, మొదలగు వారే కాకుండా మరే ఇతర రంగాలలోనైనా ఉత్తమ సేవలందించిన వాళ్ళందరినీ ఇంటర్వ్యూ చేయడం మనం చూస్తూ ఉంటాం. వీళ్ళజీవితాలు ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తాయి, దారిని చూపిస్తాయి.

ప్రశ్నలుః

1) ప్రముఖులను ఇంటర్వ్యూ చేయడానికి ఎట్లా సిద్ధం కావాలి?
(అ) మానసికంగా సంసిద్ధులుగా
(ఆ) ముందుగా అనుమతి తీసుకుని
(ఇ) ముందుగా కొన్ని అంశాలపై ప్రశ్నలు తయారు చేసుకోవాలి
(ఈ) బలవంతపు జవాబులు ఆశించడానికి

2) ప్రముఖులను ఇంటర్వ్యూ ఎందుకు చేస్తారు?
(అ) వారి వివరాలను, విశేషాలను తెలుసుకోవటానికి.
(ఆ) అభ్యర్థి ప్రతిభను పరీక్షించడానికి.
(ఇ) వారిని పరిచయం చేసుకోవడానికి.
(ఈ) ఇవేవీ కాదు.

3) మొదటి రకం ఇంటర్వ్యూ దేనికి సంబంధించినది?
(అ) ఉద్యోగాన్ని సంపాదించడానికి
(ఆ) జీవితంలో ముందుకు సాగడానికి,
(ఇ) ఉద్యోగాల ఎంపికలో అభ్యర్థి ప్రతిభను పరీక్షించడానికి
(ఈ) పరిచయాలు పెంచుకోవడానికి

4) ఇంటర్వ్యూ అంటే ఏమిటి?
(అ) అభ్యర్థి యొక్క జ్ఞాన పరిధిని తెలుసుకోవడం
(ఆ) ప్రముఖుల వివరాలను,విశేషాలను తెలుసుకోవడం
(ఇ) గొప్పవాళ్ల వ్యక్తిగత వివరాలను తెలుసుకోవడం
(ఈ) పైవన్నీ

5) ప్రముఖులను ఇంటర్వ్యూచేయడం వల్ల ఉపయోగం ఏమిటి?
(అ) ప్రజలకు వారి జీవిత విశేషాలు తెలుస్తాయి
(ఆ) ప్రముఖుల ఇంటర్వ్యూలు ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తాయి, దారిని చూపిస్తాయి.
(ఇ) ప్రముఖుల ఇంటర్వ్యూలు ఎందరికో స్ఫూర్తిని కలిగించవు, దారిని చూపించవు.
(ఈ) వారందించిన సేవలు, ఆశయాలు,ముఖ్య సన్నివేశాలు, ఘట్టాలు అర్థం అవుతాయి

## <u>సెక్షన్ – బి</u>

II. <u>ఇది వ్యాకరణ విభాగము</u>. ఈ విభాగంలో **(4)** ఉప విభాగాలు ఉన్నాయి. ప్రతి విభాగానికి 4 మార్కులు కేటాయించబడ్డాయి.

2. ఈ క్రింది వ్యాకరణంలో <u>ఏవైనా 4</u> (నాలుగు) సంధి కార్యాలకు జవాబులు రాయండి.

**4X1 = 04**

*<u>సూత్రము</u>: కర్మధారయ సమాసము నందు ము వర్ణమునకు పుంపులు వస్తాయి.*

1) పై సూత్రము ఏ సంధికి చెందినది?
   (అ) గసడదవాదేశ సంధి (ఆ) పడ్వాది సంధి
   (ఇ) పుంప్వాదేశ సంధి (ఈ) ద్విరుక్త టకార సంధి

2) ఆదేశము అంటే ఏమిటి?
   (అ) శత్రువు వలె వచ్చి చేరేది (ఆ) మిత్రుని వలె వచ్చి కలిసేది
   (ఇ) తండ్రి వలె ఆదరించేది (ఈ) తల్లి వలె ప్రేమించేది

3) సంధి అంటే ఏమిటి?
   (అ) రెండు పదాల కలయిక (ఆ) ఒక పదం ఒకసారి వచ్చుట
   (ఇ) రెండు పదాలు వెంటవెంటనే వచ్చుట (ఈ) ఒకే పదం యొక్క పునరుక్తి

4) ముత్యపు చిప్ప - ఈపదాన్ని విడదీయండి.
   (అ) ముత్యముపు + చిప్ప (ఆ) ముత్యము + చిప్ప
   (ఇ) ముత్యపు + చిప్ప (ఈ) ముత్యం + చిప్ప

5) కర్మధారయము అనగా
   (అ) పూర్వపద ప్రాధాన్యము (ఆ) ఉత్తర పద ప్రాధాన్యము
   (ఇ) ఉభయ పద ప్రాధాన్యము (ఈ) విశేషణ విశేష్య సంబంధం గలది

3. ఈ క్రింది ప్రశ్నలలో <u>ఏవైనా (4) నాలుగింటికి</u> సమాసాలు గుర్తించి రాయండి. **4X1 = 04**

1) ఆనందోత్సాహాలు-----సమాసం పేరు..
   (అ) ద్విగు (ఆ) ద్వంద్వ
   (ఇ) బహువ్రీహి (ఈ) రూపక

2) దశావతారాలు ------- విగ్రహ వాక్యం..
   (అ) దశ అనే సంఖ్య గల అవతారాలు (ఆ) దశ అవతారాలు
   (ఇ) పదిసంఖ్యతోనిండిన అవతారాలు (ఈ) అవతారాలు పది

3) చక్రము పాణి యందు కలవాడు---- సమాస పదం..
   (అ) చక్రమే పాణి (ఆ) విష్ణువు
   (ఇ) చక్రపాణి (ఈ) పాణి చక్రము

4) బహువ్రీహి సమాస లక్షణం...

(అ) ఉభయ పదార్ధ ప్రాధాన్యము (ఆ) అన్య పదార్ధ ప్రాధాన్యము

(ఇ) తాద్రూప్య రూపకం (ఈ) సంఖ్యావిశేషణం

5) ద్విగు సమాస లక్షణం------

(అ) విశేషణ విశేష్య సంబంధం గలది (ఆ) ఉత్తర పద ప్రధాన్యము గలది

(ఇ) సంఖ్యావిశేషణం గలది (ఈ) పైవేవీ కావు

4. ఈ క్రింది పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి, క్రింది ప్రశ్నలలో ఏవైనా (4) నాలుగింటికి జవాబులు గుర్తించి రాయండి. **4X1 = 04**

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ దీక్షంబూని సర్వం సహా

1) ఈ పద్యపాదమునందు యతి స్థానాక్షరములు ఏవి?

(అ) 1 నుండి 11 (ఆ) 1 నుండి 10

(ఇ) 1 నుండి 14 (ఈ) 1 నుండి 12

2) ఈ పాదము ఏ పద్యమునకు చెందినది?

(అ) ఉత్పలమాల (ఆ) చంపక మాల

(ఇ) శార్దూలం (ఈ) మత్తేభం

3) శార్దూలంలో ఉండే గణాలేవి?

(అ) నజభజజజర (ఆ) సభరనమయవ

(ఇ) భరనభభరవ (ఈ) మసజసతతగ

4) ఈ పద్యపాదంలో అక్షరాలు ఎన్ని?

(అ) 21 (ఆ) 19

(ఇ) 20 (ఈ) 18

5) ప్రాస అంటే ఏమిటి

(అ) పద్యపాదంలో మొదటి అక్షరం (ఆ) పద్యపాదంలో రెండవ అక్షరం

(ఇ) పద్యపాదంలో పదియవ అక్షరం (ఈ) పద్యపాదంలో పన్నెండవ అక్షరం

5. ఈ క్రింది వాటిలో (4) నాలుగింటికి అడిగిన విధంగా అలంకారాలు గుర్తించండి **4X1 = 04**

1) ఉపమాలంకారానికి లక్షణం...

(అ) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన సమానధర్మం

(ఆ) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన పోలిక

(ఇ) ఉపమాన సమానధర్మములకు మనోహరమైన పోలిక

(ఈ) ఉపమావాచక ఉపమేయములకు మనోహరమైనపోలిక

2) అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణం…
(అ) సహజ స్థితిని ఎన్నోరెట్లు ఎక్కువ చేసి చెప్పడం
(ఆ) పెద్దపెద్ద మేడలు ఆకాశమును తాకవు
(ఇ) భూపాలకులు పరోపకారులు
(ఈ) ఆ యేనుగు నడుస్తున్న కొండ వలె ఉన్నది

3) క్రమాలంకారానికి మరో పేరు.
(అ) అక్రమాలంకారం (ఆ) సంఖ్యాలంకారం
(ఇ) యథాసంఖ్యాలంకారం (ఈ) అర్థాలంకారం

4) ఉపమానము అంటే ఏమిటి?
(అ) ప్రసిద్ధ వస్తువు (ఆ) ప్రస్తుత వస్తువు
(ఇ) మూడవ వస్తువు (ఈ) ఇవేవీ కాదు

5) టోక్యో ఒలింపిక్స్ లో నీరజ్ చోప్రా, రవికుమార్ దహియాలు స్వర్ణ రజత పతకాలు సాధించారు. ఈ వాక్యంలోని అలంకారం ఏది?
(అ) అర్థాంతరన్యాసాలంకారం (ఆ) ఉపమాలంకారం
(ఇ) యథా సంఖ్యాలంకారం (ఈ) అతిశయోక్త్యలంకారం

<u>ప్రధాన పాఠ్య పుస్తకము నుండి</u>

6. ఈ కింది <u>రెండింటికి</u> పర్యాయపదాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X2 = 04**
1) సమరము పదానికి సమానమైన అర్థాన్ని ఇచ్చే పదాలు?
అ) సమిజ్జయము, మరణము ఆ) యుద్ధము, కదనము,
ఇ) ఆహవము, పతాకము ఈ) పోరాటము, రాయబారము

2) పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అని గ్రామ స్వరాజ్యం కోసం గాంధీజీ కలలు కన్నారు. జన పదాలనుబాగు జేసుడే దేశ సౌభాగ్యమనుకొన్నాడు – పర్యాయపదాలు గుర్తించండి.
అ) పల్లెలు, గ్రామాలు, జనపదాలు ఆ) ఊర్లు, పల్లెలు, పట్టణాలు
ఇ) పల్లెలు, జనపదాలు, పట్టుగొమ్మలు ఈ) పట్టుగొమ్మ, స్వరాజ్యం, సౌభాగ్యం

7. ఈ కింది వానిలో <u>రెండింటికి</u> జాతీయాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X2 = 04**
1) <u>“అబద్ధము చెప్పుట”</u> అనే అర్థాన్ని ఇచ్చే జాతీయాన్ని గుర్తించండి.
అ) అసత్యము చెప్పుట ఆ) మోసగించుట
ఇ) ఇచ్చి లేదనుట ఈ) పలికి లేదని బొంకుట

2) ఈ క్రింది జాతీయమునకు అర్థములు గుర్తించండి.
<u>పీడ వదలడం</u>
అ) నశించడం ఆ) అంతమవడం
ఇ) మరణించడం ఈ) అ మరియు ఆ

3) బ్రహ్మాస్త్రం - జాతీయానికి అర్థాన్ని రాయండి.

అ) రక్షణ　　ఆ) కొద్దిపాటి ఆనందం

ఇ) తిరుగులేనిది　　ఈ) కష్టపడి సాధించడం

8. ఈ కింది వానిలో <u>రెండు సామెతలను</u> గురించి జవాబు పత్రంలో రాయండి. **2X2 = 04**

1) "అడుసు తొక్కనేల కాలు కడుగ నేల" ఈ సామెత వాడుకకు తగిన సందర్భాన్ని గుర్తించండి.

అ) సంబంధం లేని విషయాల్లో తలదూర్చి; బాధలు, కష్టాలు అనుభవించినప్పుడు

ఆ) అనవసర విషయాల్లో జోక్యం చూపినప్పుడు

ఇ) అవసరమైనప్పుడు కూడా కల్పించుకోక పోయిన సందర్భం

ఈ) ఏ పనీ చేయకుండా హాయిగా తిని కూర్చున్నప్పుడు

2) ఈ క్రింది వాక్యానికి సరైన సామెతను గుర్తించండి.

<u>చెరువుల పడ్డోన్ని తీసి బావిలేసినట్లు</u>.

అ) సుఖాల పైన సుఖాలు రావడం　　ఆ) కష్టాలపైనా కష్టాలు రావడం

ఇ) ఒక కష్టం తరువాత సుఖం రావడం　　ఈ) ఒక సుఖం తరువాత కష్టం రావడం

3) ఈ క్రింది వాక్యానికి సరైన సామెతను గుర్తించండి

<u>ఒకరి బాధ మరొకరికి సంతోషాన్ని కలిగించుట</u>

అ) అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని

ఆ) ఎద్దు పుండు కాకికి ముద్దు

ఇ) ఉరుము ఉరిమి మంగలం మీద పడినట్లు

ఈ) అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు

9. ఈ కింది వానిలో <u>రెండు ప్రక్రియల</u>ను గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X1=02**

1) నగర గీతం ఏ ప్రక్రియకు చెందిన పాఠం

అ) వచన కవిత　　ఆ)పురాణ కవిత

ఇ) భాషా వ్యాసం　　ఈ)చారిత్రక వ్యాసం

2) భిక్ష పాఠ్యాంశము ఏ ప్రక్రియకు చెందినది

అ) ప్రాచీన కవిత　　ఆ) పురాణ కవిత

ఇ) ప్రాచీన పద్యం　　ఈ) కథానిక

10. కింద ఇవ్వబడిన పరిచిత గద్యాంశము మరియు పరిచిత పద్యాంశంల నుండి <u>ఒకదానిని స్వీకరించి</u>, దాని కింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **5X1 = 05**

(అ) ఈ క్రింది <u>పరిచిత గద్యాంశము</u>ను చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి.

కనీస అవసరాలు తీరడం, గౌరవ ప్రదంగా బ్రతకడం ప్రజల ప్రాథమిక హక్కు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యేవి. పరాయి పాలనలో నిధుల మళ్ళింపు, పాలనా పరమైన వివక్ష వల్ల అవి తెలంగాణకు అందలేదు. అందువల్ల మూడుతరాల అణచివేతలో మగ్గిన సమాజాన్ని మళ్ళా సంక్షేమపథకాల రూపంలో ఆదుకోవడం తప్పనిసరి.

తెలంగాణకు నీటిపారుదల రంగంలో జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దడం ఒక బృహత్కార్యం. పరిపాలనా రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం కూడా అవసరమే. తెలంగాణ ఒకప్పుడు దేశంగా ఉండేది. స్వీయ పరిపాలన మనకు కొత్తగాదు. అపారమైన వనరులు ఉన్నాయి. ప్రజలు కష్టించే తత్వం గలవారు. బుద్ధిబలానికి కొదవ లేదు. ఇందుకుతోడు మూడు తరాల పాటు స్వేఛ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడిన జాతికి వాటి విలువ తెలిసే ఉంటుంది. అందువల్ల తెలంగాణ భవిష్యత్తుపై సందేహానికి తావు లేదు. స్వతంత్ర తెలంగాణ అభివృద్ధి బాటలో పయనిస్తుంది. ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది.

ప్రశ్నలు.

1) ఎప్పుడు తెలంగాణకు సంక్షేమ పథకాలు అందలేదు?
అ) పరాయి పాలనలో నిధుల మళ్ళింపు వల్ల
ఆ) పాలనా పరమైన వివక్ష వల్ల
ఇ) అ మరియు ఆ
ఈ) పైవేవీ కాదు

2) మూడుతరాల సమాజము ఎందుకు అణచివేతలో మగ్గింది?
అ) పరాయి పాలన ఆ) నిధుల మళ్ళింపు,
ఇ) పాలనా పరమైన వివక్ష. ఈ) పైవన్నీ

3) తెలంగాణ పరిపాలనా రంగంలో ఏది అవసరం?
అ) భవిష్యత్తుపై సందేహాలు లేకుండడం ఆ) ప్రజలను ఆదుకోవడం
ఇ) సంస్కరణలు ప్రవేశపెట్టడం ఈ) అన్యాయాన్ని చక్కదిద్దడం

4) తెలంగాణ జాతి ఎటువంటిది?
అ) స్వేఛ్ఛా స్వాతంత్ర్యాల విలువ తెలిసినది
ఆ)స్వేఛ్ఛా స్వాతంత్ర్యాల విలువ తెలియనిది.
ఇ) అణచివేతలో మగ్గినది
ఈ) స్వీయరాష్ట్రం కోసం పోరాడినది

5) తెలంగాణ ప్రజలు ఎలాంటివారు?
అ) బుద్ధిబలం కొదువ గలవారు
ఆ) బుద్ధిబలం కలిగి,పోరాడే తత్వంగలవారు
ఇ)ఇతరుల అణచివేతలో మగ్గిన వారు
ఈ) పరాయి పాలనకు అలవాటు పడ్డవారు

**(లేదా)**

(ఆ) ఈ క్రింది పద్యము చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి.

పొత్తంబై కడు నేర్పుతో హితమునుద్బోధించు మిత్రుండు,సం
విత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వా
యత్తంబైన కృపాణమై యరుల నాహరించు మిత్రుండు, ప్రో
చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

<u>ప్రశ్నలు.</u>

1) స్నేహితుడు మంచి చెప్పేటప్పుడు ఎలా ఉంటాడు?

అ) మస్తకము    ఆ)వాస్తవికము

ఇ) పుస్తకము    ఈ) కోస్తా ప్రాంతము

2) కార్యసాధనములో నెయ్యము ఎలా ఉంటాడు?

అ) విలువైన ధనము    ఆ)తల్లిదండ్రులిచ్చిన ఆస్తి

ఇ) స్వార్జితమైన ధనం    ఈ) పైవేవీ కాదు

3) కత్తిని పట్టుకుని చెలికాడు ఏమి చేస్తాడు?

అ) మిత్రులను సంపాదిస్తాడు    ఆ)కష్టాలను తొలగిస్తాడు

ఇ) జీవితాంతం తోడుంటాడు    ఈ) శతృవులను సంహరిస్తాడు

4) మంచి సోపతి ఏమి ఇవ్వగలడు?

అ) సుఖాన్ని    ఆ)జీవితాన్ని

ఇ) స్నేహాన్ని    ఈ) సంతోషాన్ని

5) పొత్తంబై – పదాన్ని విడదీయండి.

అ) పొత్తంబు+అయి    ఆ) పొత్తంబు+ఐ

ఇ) పొత్తంబు+ఆయి    ఈ) పొత్+తంబై

## <u>పార్టు - బి</u>

## <u>సెక్షన్ - సి</u>

III. <u>ప్రధాన పాఠ్య పుస్తకము సింగిడి-2 నుండి</u>

11. ఈక్రింది ప్రశ్నలలో <u>మూడింటికి</u> సంగ్రహంగా జవాబు రాయండి. **3X2 = 06**

1) నగరజీవికి తీరిక దక్కదు. కోరిక చిక్కదు. అనే కవితా పంక్తులలోని వాస్తవాన్ని వివరించండి.
2) “మిత్రుడు పుస్తకం వలె మంచి దారి చూపుతాడు” అని ఎట్లా చెప్పగలరు?
3) హాలికునకు కావలసిన వసతిసౌకర్యాలు ఏవిధంగా ఉంటే అతడు సంతృప్తి చెందుతాడు?

4) పూజకు సత్యం, దయ, ఏకాగ్రత అనే పుష్పాలు అవసరం అని గ్రహించారు కదా! మరి చదువు విషయంలో ఏవేవి అవసరం అనుకుంటున్నారు?

12. ఈక్రింది ప్రశ్నలలో <u>రెండింటికి</u> సంగ్రహంగా జవాబు రాయండి. **2X2 = 04**

1) కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారిని సామల గురుస్థానీయులుగా ఎందుకు భావించారు?
2) పత్రికల్లోని సంపాదకీయాలకు, సాధారణ వార్తలకు మధ్యనున్న భేదాలేవి?
3) నాటి తెలంగాణములో తెలుగుభాష ఉచ్ఛస్థితిలో ఉందని ఎట్లా చెప్పగలరు?

13. ఈ క్రింది ప్రశ్నలలో <u>ఒకదానికి</u> విపులంగా జవాబు రాయండి. **1X4 = 04**

1) గోల్కొండ పట్టణము అంద చందాలు, వైభవము, విశిష్టత గురించి రాయండి.
2) పత్రికల్లోని సంపదకీయాలకు, సాధారణ వార్తాంశాలకు మధ్యనున్న భేదాలు ఏవి?

14. ఈ క్రింది ప్రశ్నలలో <u>ఒకదానికి</u> విపులంగా జవాబు రాయండి. **1X4 = 04**

1) కోపంవల్ల కలిగే దుష్పరిణామాలను గురించి రాయండి.
2) నేటి సమాజానికి దాతృత్వం గల వ్యక్తుల ఆవశ్యకతను తెలుపండి.

15. క్రింది పద్యాలలో <u>ఒకదానికి</u> అన్వయక్రమంలో ప్రతిపదార్థాలు రాయండి **1X6 = 06**

(అ) నిరయంబైన నిబంధమైన ధరణీ నిర్మూలనంబైన దు
ర్మరణంబైన, గులాంతమైన నిజమున్ రానిమ్ము, కానిమ్ము, పో
హరుడైనన్, హరియైన నీరజభవుం డభ్యాగతుండైన నౌ
దిరుగన్ నేరదు నాదు జిహ్వ, వినుమా! ధీవర్య! వేయేటికిన్?

**(లేదా)**

(ఆ) ఆ కంఠంబుగ నిష్ఠ మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీకంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులు గందభోజులు శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్.

IV. <u>ఉప వాచకము – మన ఇతిహాసము – రామాయణం</u>

16. ఈక్రింది <u>ఉపవాచక</u> ప్రశ్నలలో <u>రెండింటికి</u> విపులంగా జవాబు రాయండి. **2X4=08**

1) వాల్మీకిమహర్షి రామాయణ రచనకు శ్రీకారం చుట్టడానికి దారి తీసిన పరిస్థితులు ఏవి ?
2) శ్రీరామచంద్రుడు వానర సైన్యంతో లంకా నగరానికి చేరుకున్న విధానాన్ని వర్ణించండి.
3) రావణాసురుడు మారీచుని సహాయంతో సీతదేవిని అపహరించిన వైనాన్ని తెలపండి.
4) రామాయణంలో మీకు నచ్చిన పాత్ర మరియు ఎందుకు నచ్చినదో వివరించండి?

## సెక్షన్ - డి

V. 17. రచనా ప్రక్రియలు

1) ఈ క్రింది విషయాన్ని చదివి, అర్థం చేసుకొని, అడిగినట్లుగా ఒక లేఖ రాయండి. (లేఖారచన) **1X4=4**

నీ పేరు విశ్వతేజ. సైనిక్ పురి, హైద్రాబాదులో నివసిస్తున్నావు. వానా కాలంలో నాలాలు, మ్యాన్ హొల్ లు నిండి మురుగు నీరు రోడ్లపై ప్రవహించడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలను నిరోధించడం కోసం మ్యాన్ హొల్ లు మూసి ఉంచడం, మురుగు కాల్వలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, క్యారీబ్యాగులు అడ్డు పడకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, రోడ్లపై వాననీరు నిలవకుండా జాగ్రత్తపడడం వంటి తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాదు వారికి ఒక లేఖ వ్రాయుము.

2) ఈ క్రింది రచనా ప్రక్రియలలో ఒకదానికి **80** నుండి **100** పదాలలో జవాబు రాయండి. **1X4 = 04**

అ) దినచర్య

నీ పేరు పూర్ణతేజ. నీవు పదవ తరగతి చదువుతున్నావు. 'కరోనా వ్యాధి పీడిత అనుమానితులను విడిగా ఉంచడం' అనే నిబంధన ప్రకారం బడికి, సమాజానికి, ఇంట్లో వ్యక్తులకు దూరంగా ఇంట్లోనే ఒక గదిలో నిర్బంధంలో ఉండిపోవడం వల్ల నీలో కలిగిన అనుభూతులను, ఊహలను దినచర్య గా రాయండి.

**(లేదా)**

ఆ) వార్తారచన: క్రింది వివరాలతో ఒక వార్తానివేదిక రాయండి

నీ పేరు అక్షయ్. ఆదిలాబాదు జిల్లా బాసర లోని మీ పాఠశాలలో వార్షిక క్రీడాదినోత్సవం జరిగింది. దానిని గూర్చి ఈ క్రింద ఇవ్వబడిన ఆధారాలతో నమస్తే తెలంగాణ వార్తాపత్రికకు ఒక వార్తానివేదిక రాయండి.

ప్రభుత్వ పాఠశాల – స్పోర్ట్స్ డే – ముఖ్యఅతిథి – స్థానిక ఎమ్మెల్యే - విద్యార్థులు - పట్టుదల – అంకితభావం – దేశ ప్రగతి అభివృద్ధి – విద్యార్థుల చేతిలో – విద్యార్థులు - క్రమ శిక్షణ – సేవా కార్యక్రమాలు – పతాకాలు - మిఠాయిలు.

((((()))))